అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 200 | 29-08-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## గోదావరి జలాల తరలింపులో

# శ్రీపాద కీలకం



వివరాలు 2 లో..



- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కు మార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు.



## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

### సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ సూచించారు.

## మెదక్ జిల్లాలో బిఆర్ఎస్

# నేతల పర్యటన

- వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు పరామర్శ
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే, రేవంత్ రెడ్డి ఏమో మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నడని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఒక మంత్రి హెలికాప్టర్‌ను అత్యవసర పరిస్థితుల్లోనే వాడాలని అంటున్నాడు.. వాళ్లేమో పెళ్ళికి, బీహార్‌లో రాజకీయాలకు వాడుతారని దుయ్యబట్టారు.

వివరాలు 2లో



## సహాయక చర్యలకు

# హెలికాప్టర్లు

ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం



2 లో..

## వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని కాపాడిన ఆర్మీ

కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి



సిరిసిల్ల జిల్లాలో వరదలో చిక్కుకున్న ఐదుగురిని ఆర్మీ సిబ్బంది రక్షించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టుకు అవతలివైపు పశువులను మేపేందుకు బుధవారం ఐదుగురు వ్యక్తులు వెళ్లారు. ఒక్కసారిగా వరద రావడంతో వారంతా అక్కడే చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి రెండు హెలికాప్టర్లను తెప్పించారు. ఈక్రమంలో వరదలో చిక్కుకున్న వారిని గురువారం ఆర్మీ అధికారులు రెండు హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. సహాయక చర్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.



## ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

### చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల

2 లో..

## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో

# కెటిఆర్ పర్యటన

- వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత
- రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు

2 లో..

భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారె డ్డి రాకపోకలు నిలిచి పోయా యని అన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు.



## సిరిసిల్ల జిల్లాలో

# వరద సందర్శనలు

### ఎదురుపడ్డ కెటిఆర్ బండి..పలకరింపులు

రాజన్న సిరిసిల్ల, అక్షరకలం ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా నర్మాలలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. నర్మాలలో వరద బాధితులను పరామర్శించి వస్తుండగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్‌ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా అంటూ ఒకరికొకరు పలుకరిం చుకున్నారు. కష్టపడుతున్నవంటూ ఈ సందర్భంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనంతరం నర్మాల బాధితులను పరామర్శించేందుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

హైదరాబాద్,

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కాను న్నాయి .సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.

# మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల పర్యటన










## వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు పరామర్శ

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

మెదక్, అక్షరకలం ప్రతినిధి

ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే, రేవంత్ రెడ్డి ఏమో మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నడని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఒక మంత్రి హెలికాప్టర్‌ను అత్యవసర పరిస్థితుల్లోనే వాడాలని అంటున్నాడు.. వాళ్లేమో పెళ్ళికి, బీహార్‌లో రాజకీయాలకు వాడుతారని దుయ్యబట్టారు. మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం పర్యటించింది. రాజీపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'మెదక్ జిల్లా రాజీపేట వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు- పోల్ ఎక్కి నాలుగైదు గంటలపాటు- సహాయం కోసం ఎదురు చూశారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి సమాచారమిచ్చినా వారు పట్టించుకోలేదు.. మధ్యాహ్నం కరెంట్ పోల్ కూడా కొట్టుకుపోవడంతో వారు చనిపోయారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్లు ప్రాణాలతో దక్కేవారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే. చనిపోయిన రెండు కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి. మెదక్ ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. తాగునీరు లేకపోవడంతో వర్షం నీరు తాగుతున్నారు. ధూప్ సింగ్ తాండా ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని' హరీశ్ రావు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాల్లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పర్యటించారు. ముంపు గ్రామాల్లో తిరుగుతూ తామున్నామంటూ బాధితులకు భరోసానిచ్చారు. ప్రజలను పరామర్శించారు. బూరుగుపల్లి గ్రామంలో తెగిపోయిన రోడ్డు పరిశీలించిన ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు. అక్కడి నుంచి స్థానిక నాయకుల వాహనాలలో రాజాపేటకు బయలుదేరి వెళ్లారు.

# సహాయకచర్యలకు హెలికాప్టర్లు

## ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం

కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి

:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు.

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

## చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉద్యోగలు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

# సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన

## వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత

## రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు

సిరిసిల్ల, అక్షరకలం ప్రతినిధి

భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

## మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం

## ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి

## కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే

## అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు

## వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

పెద్దపల్లి, అక్షరకలం ప్రతినిధి

గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు



హైదరాబాద్,

వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా





చూడాలని ప్రార్ధించనన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గోని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.



# భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

### పాడుబడ్డ ఇళ్లల్లో ప్రజలను ఖాళీ చేయించాలి

### విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు

### వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన

### తక్షణ చర్యలకు సిఎం రేవంత్ ఆదేశ్



హైదరాబాద్,

హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు- ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటు-లో ఉంచుకోవడంతో పాటు- అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు- చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి. వెంటనే అక్కడ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు.

# భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు

## మెదక్,కామారెడ్డిల్లో వదరల పరిస్థితిపై ఆరా అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్




హైదరాబాద్,

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగు చర్యలు చేపడుతున్నట్టు- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలను జారీ చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిస్థితులను సమీక్షించారు. ఈ -టె-లికాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మెదక్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలకు అదనంగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. అదేవిధంగా సహాయ పునరావాస చర్యలను చేపట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ల వద్ద విపత్తుల నిర్వహణకు సంబంధించిన నిధులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోచారం ప్రాజెక్టు డ్యాం పై నుండి నీరు ప్రవహిస్తుందని, ఈ విషయంలో నదికి సమాంతరంగా ఉన్న కాలువకు గండి కొట్టి నీటిని విడుదల చేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఏవైతే ప్రాజెక్టులు చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయో ఆయా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు, ఇతర సీనియర్ ఇంజనీర్లు సంబంధిత ప్రాజెక్టుల నీటి వనరుల చెంతనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఏవిధమైన సహకారం కావాలంటే, అందిస్తామని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. ఏదైనా ప్రాజెక్టు, చెరువులు మత్తడి పోస్తే వెంటనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల సీనియర్ ఇంజనీర్లు, జిల్లా ఉన్నతాధికారులు ఆయా ప్రాజెక్టుల స్థలాలలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టాలని, ముంపుకు గురైన బస్తీలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని. అన్నారు ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా ఈ ఆహారం, మంచినీటిని అందించాలన్నారు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలలో సహాయకురావాస చర్యలను పర్యవేక్షించడానికి, ఇతర సురక్షిత పనులను చేపట్టడానికి సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్టు- తెలిపారు. అదేవిధంగా, సచివాలయంలో 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత సమయంలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కల్గకుండ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తమకు అండగా ఉంటుందని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మెదక్ కామారెడ్డి నిర్మల్ జిల్లాలకు అదనంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలను పంపిస్తున్నామని, ఇప్పటికే నిర్మల్ కామారెడ్డి జిల్లాలో ఎన్టీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు-న్నాయని సీఎస్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ప్రత్యేకంగా హెలికాప్టర్లను కూడా పంపించేందుకు చర్యలు చేపట్టామని సిఎస్ వివరించారు. ఈ టెలికాన్ఫెన్స్ లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.





# పెద్దరికం సాధించాలి !

## ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): సంతరించుకొన్న వయసును, పరిణతిని సాధించిన మనసును- కాగి చల్లారిన పాలతో పోల్చి చెబుతారు. నిప్పు సెగకు తట్టుకొని, పెళపెళ మరిగి నెమ్మదిగా చల్లారిన పాలపై మీగడ చిక్కగా పేరుకొంటుంది. అలాగే జీవితంలోని ఆటుపోట్లకు ఎదురీది, ఎన్నో అపజయాలను ఎదుర్కొని సాధించిన అమూల్యమైన అనుభవం వయసుపై దట్టంగా పేరుకొంటుంది. ఎదురుదెబ్బలు తిన్న వయసే పెద్దరికాన్ని సంతరించుకొంటుంది. దాన్ని 'గడితేరడం' అంటారు. అది అందరి విషయంలో జరగదు. కొందరినే పెద్దరికం వరిస్తుంది. తక్కినవారిని ముసలితనం ఆవరిస్తుంది. పెద్దరికం మ్లలెపొదలపై ఆరేసిన పట్టుబట్ట లాంటిది. దులిపితే చాలు, పరిమళం గుప్పుమంటుంది. వారిని కదిపితే చాలు, అనుభవం అబ్బురపరుస్తుంది. మరిగి మరిగి చల్లారిన పాల మాదిరే ఏళ్ల తరబడి మనసు కోపతాపాలతో కుతకుత ఉడికి, క్రమంగా అన్నిరకాల భావోద్వేగాలు చల్లారి, ప్రశాంతంగా చిక్కబడుతుంది. జీవనయానాన్ని ముగించేలోగా వృద్ధులందరూ ఆ తరహా పరిణతిని సాధించి తీరాలి. లేకుంటే ప్రయాణం చివరి భాగంలో చీకాకులు తప్పవు. మరగకాగిన పాలకు మజ్జిగచుక్క తోడయితే అది కమ్మని పెరుగవుతుంది. ఉప్పురాయి తగిలిస్తే విరిగిపోతాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# తెలుగు, ఆంధ్రం వేర్వేరు భాషలు

తెలంగాణ, ఆంధ్ర మధ్య చారిత్రక, సాంస్కృతిక వైవిధ్యాలు ఎలా ఉన్నాయో ఇదివరకు వ్యాసంలో చూశాం. ఇక భాషా ప్రాతిపదిక మీద ఈ భాషల గురించి అవగాహన లేని ప్రధానమంత్రి నెహ్రూని ఎలా ఒప్పించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను సృష్టించారో తర్వాతి వ్యాసంలో చూద్దాం. ఇప్పుడు తెలుగు, ఆంధ్రం భాషలను అసలు ఒకే భాష అనవచ్చా? అన్నది పరిశీలిద్దాం. కన్నడ అక్షరాలు కూడా తెలుగు అక్షరాలతో పోలిక కలిగి ఉంటాయి. అంతమాత్రాన ఆ రెండు భాషలు ఒకటేనా? అంతేకాదు, దేశం బయటకు వెళ్లి చూస్తే చాలా యూరోపియన్ భాషలకి, మనకు తెలిసిన ఇంగ్లీష్ వర్ణమాలే ఉంటుంది. అయితే పదాలు, అక్షర క్రమం, ఉచ్ఛారణ, అర్థాలు పూర్తిగా వేరుగా ఉంటాయి. అలాగే తెలంగాణ తెలుగు, ఆంధ్ర ప్రాంతంలో ఉపయోగించే ఆంధ్రం కూడా వేరు భాషలు, ఒకటే భాషకి మాండలికాలు కావు. ఈ ప్రాంతాలు కూడా రెండు వేరు దేశాలుగా ఉన్నట్టు భారతంలో కూడా ఆధారాలున్నాయి. ఇక ఈ భాషల పూర్వ చరిత్ర గురించి తెలుసుకుందాం!ఆంధ్ర పదం ఋగ్వేదంలో ఐతరేయ బ్రాహ్మణంలో కనిపిస్తుంది. అందులో ఓ కీలక కథ ప్రకారం విశ్వామిత్ర మహర్షికి తన నూరుగురు కొడుకుల మీద కోపం వస్తుంది. వారి అవిధేయతని విమర్శించి, కుక్క మాంసం తింటూ బతకాలని శపించి ఇంట్లోంచి వెళ్లగొడతాడు. అప్పుడు వారిలో కొందరు దక్షిణ దిశకి ప్రయాణించి, దండకారణ్యం గుండా తెలంగాణ ప్రాంతం దాటి కృష్ణా, గోదావరి నదీ తీరాల్లో సిరపడ్డారు. ఆ ప్రాంతాలే ఈనాటి ఆంధ్ర దేశం. ఈ ప్రయాణంలో తమకు తారసపడిన ద్రవిడ భాషని గ్రహించి, తమ భాష అయిన సంస్కృతంతో కలిపి ఆంధ్ర భాషగా వారు మాట్లాడటం మొదలుపెట్టారు. అందుకే ఆంధ్ర పూర్తిగా సంస్కృత పదభూయిష్టమై, వ్యాకరణ రీతులు కూడా సంస్కృత వ్యాకరణంతోనే కలుస్తాయి. వారి భాష సంస్కృతం. మొదటినుంచీ వారి సంస్కృతి ఆర్య సంస్కృతి. మూడు లింగాల మధ్య ఉన్న తెలంగాణ ప్రాంతం అప్పటిదాకా తెలంగిగా పిలవబడి ఈ సంస్కృత సోపతి వచ్చాక త్రిలింగ దేశంగా వ్యవహరింపబడింది. క్రీ.పూ. 300వ సంవత్సరం నుంచి పరిపాలించిన చోళరాజుల కాలంలో నిర్మింపబడిన లింగమంతుల స్వామి ఆలయం సూర్యాపేటలో ఇప్పటికీ పూజలందుకుంటున్నది. అప్పటి పేరు మూడు లింగాల ప్రాంతమే తెలంగాణ. ఈ మూడు శైవక్షేత్రాలు బహుశా శివ భక్తులైన చోళుల కాలంలోనే నిర్మింపబడి ఉండాలి. ఒక్క ద్రాక్షారామ దేవాలయాన్ని చాళుక్య రాజు భీమా కట్టాడని చరిత్ర చెప్తుంది. భరతముని రచించిన నాట్య శాస్త్రంలో (క్రీ.పూ. 2వ శతాబ్దం) కూడా ఆంధ్ర జాతి, వారి భాష ఆంధ్రమని చెప్పబడింది. భరతముని తెలుగు అన్న పదం ఎక్కడా వాడలేదు. అలాగే ప్రాకృత భాషా సాహిత్యంలో కూడా ఆంధ్ర వారి భాష ఆంధ్రమనే ఉంది తప్ప, తెలుగు అన్న పదమే లేదు. ఈ ప్రాకృతాన్ని ఎక్కువగా వాడుకున్న బౌద్ధ వ్మాయంలో కూడా కృష్ణా, గోదావరి నదుల తీరాల్లో నివసించిన ఆంధ్రుల ప్రసక్తి ఉన్నది. వారి భాష ఆంధ్రమనీ సుస్పష్టంగా చెప్పబడింది. కానీ, తెలంగాణలో ఉన్న బౌద్ధ ఆరామాల్లో మాత్రం ఇక్కడి ప్రజల భాష తెలుగు అని స్పష్టంగా ఉంది. వాల్మీకి రామాయణంలో ఆంధ్ర దేశ ప్రసక్తి ఉంది. దండకారణ్యానికి సరిగ్గా కింది భాగంలో ఉందనీ, దానిని దాటితే పౌండ్ర, చోళ, పాండ్య, కేరళ దేశాలు వస్తాయనీ సీతని వెతకడానికి తన సైన్యాన్ని పంపిస్తూ, వారికి సుగ్రీవుడు వివరిస్తాడు అక్కడి భౌగోళిక వివరాలు. వేదవ్యాసుడు మహాభారతంలో కూడా ఆంధ్ర జాతి ప్రస్తావన చేస్తాడు. ఆంధ్ర రాజులను సహదేవుడు చిత్తుగా ఓడించాడని చెప్తాడు. ఆసక్తి కలిగించే విషయం ఏమిటంటే కురుక్షేత్ర మహా యుద్ధంలో అధర్మపరులు, దురాశాపరులైన కౌరవుల వైపు ఆంధ్రులు ఉండి, తమ న్యాయమైన హక్కు కోసం పోరాడిన పాండవులతో యుద్ధం చేశారు. ఆంధ్రుల మీద సుదీర్ఘ వ్యాసం రాసిన లగడపాటి రాజగోపాల్ ఈ విషయం మాత్రం చాలా జాగ్రత్తగా దాచిపెట్టాడు. మరి తెలంగాణ బిల్లు పాసవ్వకూడదని ఆయన కూడా తోటి పార్లమెంటు సభ్యులు మూర్ఛపోయేటట్టు పెప్పర్ స్ప్రే చేశాడుగా! కౌరవ బుద్ధి పోనిచ్చుకోలేదు. ఈ రకంగా వేదాల్లో, చరిత్రల్లో, పురాణాల్లో, వాఙ్మయాల్లో, ఆఖరికి 10వ శతాబ్దం తర్వాత కూడా వారి భౌగోళిక ప్రాంతం ఆంధ్రమనీ, వారి జాతి ఆంధ్ర జాతి అనీ, వారి భాష ఆంధ్ర భాష అనీ చాలా స్పష్టంగా ఉంది. క్రీస్తు పూర్వం నుంచి త్రిలింగ దేశ ప్రస్తావన వేరే చోట్ల ఉంది. అంతేతప్ప, ఆంధ్రులతో కలిపి గాని, లేక ఈ రెండు భాషలు ఒకటే అని గాని ఎక్కడా లిఖింపబడలేదు. ఈ మధ్య మెదక్‌లో దొరికిన 1300 ఏళ్ల కిందటి శాసనంలో త్రిలింగ దేశంలో తెలంగాణపురం (ప్రస్తుత తెల్లాపూర్) ఉందనీ, ఇది ప్రత్యేక దేశమనీ ఉంది. ఆంధ్ర ప్రాంతంలో మాట్లాడే భాషని మొదటినుంచీ కూడా ఆంధ్రము అనే కవులందరూ వ్యవహరించారు, నొక్కి వక్కాణించారు. వ్యాస రచిత భారతాన్ని అనువదించిన వారిని ఇలా పొగిడారు. 'నయం ఆంధ్ర భాషగ నొనర్చి జగతిబొగడు గతి నన్నపార్యు, తిక్కనను, క్రితక్రతు శంభుదాసు నెర్రకవి దలతుభక్తి!'. నన్నయకు ముందో, వెనకో అన్న వివాదం ఉన్నా, ఆ కాలంలోని ఇంకో కవి నన్నె చోడుడు కూడా ఆంధ్రం, తెలుగు వేరు భాషలని గుర్తించాడు. రెండు భాషల్లోనూ కవిత్వం వెలువడిందనీ, ఆంధ్ర కవులు పూర్తిగా సంస్కృత పదభూయిష్టమైన భాషలో రాస్తే, తెలుగు కవులు తేనెలొలుకు ప్రాంతీయ భాషలో కవితలల్లారని అప్పటి కవులందరూ గుర్తించారు. ఈ భేదం ఆంధ్ర కవిత్రయం వారి భారతం, తెలంగాణ తెలుగు మహాకవి పోతన భాగవతం చదివితే తెలుస్తుంది. కవిత్రయం రాసినది ఎవరైనా ఆంధ్ర ఆచార్యులు చెప్తే, వివరిస్తే గానీ అర్థం కాదు. అదే పోతన భాగవతం తెలుగు భాష వచ్చిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది. ఇద్దరు పరమశివ భక్తులైన నన్నె చోడుడి కుమార సంభవం, తెలంగాణ కవి పాల్కురికి సోమనాథుడి బసవపురాణం గమనించినా ఈ రెండు భాషల మధ్య వ్యత్యాసం స్పష్టంగా తెలుస్తుంది. అంతేకాదు, తానే మొదటి తెలుగు కవి అని గ్రహించి సోమనాథుడు కవి పండితులను ఈ విధంగా ప్రార్థించాడు: 'ఆరూఢ్య గద్య పద్యాది ప్రబంధ పూరిత సంస్కృతభూయిష్ట రచన మానుగా సర్వ సామాన్యంబు గామి జాను తెలుగు విశేషము ప్రసన్నతకు'. పండితారాధ్య చరిత్రలో చేసిన ఈ విన్నపం అర్థం ఇది: 'నేను రచిస్తున్నది తెలుగు పుస్తకమని తిరస్కరిస్తారేమో, సాక్షాత్తూ వేదోపనిషత్తుల సారమంతా తెలుగులోకి తెస్తున్నాను, ఆదరించండి' అని. పాల్కురికి సోమనాథుడు సంస్కృత, కన్నడ, తెలుగు, ప్రాకృత, తమిళ, మరాఠీ భాషల్లో కూడా పండితుడు, బహు భాషా కోవిదుడైనా, ప్రాంతీయ భాష, తన మాతృ భాష అయిన తేనెలూరే తెలుగునే ఎంచుకున్నాడు. నిజానికి ఇతనినే మొట్టమొదటి తెలుగు కవి అనాలి. ఎందుకంటే, ఆంధ్రంలో భారతం అనువదించిన నన్నయ వాళ్లు పూర్తిగా సంస్కృత ఛందస్సు, సంస్కృత వ్యాకరణం నిబంధనలు పాటించారు. కానీ, సోమనాథుడు తెలుగు ఇతివృత్తాలు, తెలుగు ఛందస్సు, తెలుగు నుడికారం, జాను తెలుగును స్వీకరించి ఒక మహాకావ్య రచన చేశాడు. ఇందులో ఆంధ్ర భాష పదం ఒక్కటీ కనిపించదు. అంటే ఈ రెండు వేటికవి సంపూర్ణంగా ఏర్పడిన భాషలే కదా! 20వ శతాబ్దంలో కూడా ఈ రెండు భాషలు వేరన్న భావమే స్పష్టంగా ఉంది. ఆంధ్రులు తమ స్వరాష్ట్రం కోసం నడిపిన సభలను ఆంధ్ర మహాసభలన్నారు. 1956 వరకు వచ్చిన వార్తా పత్రికలు కూడా ఆంధ్ర వారిది ఆంధ్ర భాషగానే వ్యవహరించాయి. మద్రాసు నుంచి విడిపోయినప్పుడు కూడా 'ఆంధ్ర' రాష్ట్ర ఉద్యమమే కానీ, తెలుగు అన్న పదం వాడలేదు. 20వ శతాబ్దంలో కూడా ఈ రెండు భాషలు వేరన్న భావమే స్పష్టంగా ఉంది. ఆంధ్రులు తమ స్వరాష్ట్రం కోసం నడిపిన సభలను ఆంధ్ర మహాసభలన్నారు. 1956 వరకు వచ్చిన వార్తా పత్రికలు కూడా ఆంధ్ర వారిది ఆంధ్ర భాషగానే వ్యవహరించాయి. మద్రాసు నుంచి విడిపోయినప్పుడు కూడా 'ఆంధ్ర' రాష్ట్ర ఉద్యమమే కానీ, తెలుగు అన్న పదం వాడలేదు. నిజానికి తమ భాష తెలుగు అని అనుకొని ఉంటే 1953లో మద్రాసు నుంచి విడిపోయినప్పుడే, 1952లోనే రాష్ట్రమైన తెలంగాణలో కలపమని ఎందుకు అడగలేదు? తమ ఆంధ్ర, తెలంగాణ తెలుగు ఒకే భాషలని అతి తెలివైన నాయకులకు మూడేళ్లకి గానీ తెలియలేదా? ప్రత్యేక రాష్ట్రమయ్యాక తమ రాష్ట్రంలో ఉన్న వనరులు ఉపయోగించుకునే తెలివి లేక, ప్రజల అభివృద్ధి మీద శ్రద్ధ లేక, మూడేండ్లలోనే ఆర్థికంగా చితికిలపడి, 12 కోట్ల రూపాయలు కేంద్రానికి అప్పుపడ్డాక, అప్పుడు బుర్రల్లో మెరిసిందా కొత్త ఐడియా తమ ఆంధ్రం, తెలంగాణ తెలుగు ఒకటేనని. ఈ విలీనానికి కారణం భాషలు ఒక్కటి కావడం కాదు, భావసమైక్యత అంత కంటే కాదు.

# ఈ సారైనా జరిగేనా ?

## పాలకులు లేక గ్రామాల్లో సమస్యల తాండవం
## ఏజెన్సీ నాన్ ఏజెన్సీ సుడిగుండంలో మంగపేట
## 2011 నుండి జరగని సర్పంచ్ ఎన్నికలు
## దుర్వినియోగం అవుతున్న జీపీ నిధులు

మంగపేట, ఆగస్టు 28 ( అక్షర కలం ) :



మంగపేట మండలంలో గ్రామ పంచాయతీలకు 2011 నుండి ఎన్నికలు జరగలేదు. పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో గ్రామాలలో సమస్యలు తాండవం చేస్తున్నాయి. గ్రామాభివృద్ధి గురించి పట్టించుకునే నాధుడు లేకపోవడంతో మండలంలోని గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. మంగపేట మండలంలో గతంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన పంచాయతీలలో భాగంగా మంగపేట మండలంలో కొత్తగా మరో ఏడు గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. దీంతో మండలంలో మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య 25కి చేరింది. పాలకవర్గం లేక పోవడంతో ఆయా గ్రామాలలోని సమస్యలు పేరుకుపోయాయి. మండలంలోని గ్రామ పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో మండలంలో పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు విన వస్తున్నాయి. పంచాయతీలకు సర్పంచులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి మమేకమై జీపీ నిధులను కొల్లగొడుతున్నారని, మండలంలోని పలు గ్రామాలలో గ్రామ పంచాయతీ నిధులు పక్కదారి పడుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### ఏజెన్సీ నాన్ ఏజెన్సీ సుడిగుండంలో మంగపేట ..........

మంగపేట మండలం ఏజెన్సీయా ? నాన్ ఏజెన్సీయా ? అనే అంశంపై గిరిజనేతరులకి, ప్రభుత్వానికి మధ్య న్యాయస్థానంలో వివాదం నడుస్తుండడంతో గత మూడు దఫాలుగా మంగపేట మండలంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదు. అంతే కాకుండా 2014లో ఎంపీటీసీలకు జనరల్ విధానంలో ఎన్నికలు జరిగినా




గిరిజన, గిరిజనేతర వివాదంతో ఎంపీటీసీలుగా గెలిచిన వారు ప్రమాణ స్వీకారం కూడా చేయలేదు. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మంగపేట గ్రామ పంచాయతీల సర్పంచులను వంద శాతం గిరిజనులకు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రొటేషన్ పద్దతిలో మంగపేట మండలంలో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని గిరిజనేతరులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు వినతిపత్రాలు అందచేశారు. అంతే కాక మండలంలో గ్రామ పంచాయతీలను వంద శాతం గిరిజనులకు కేటాయించడాన్ని నిలిపి వేయాలని మండలానికి చెందిన కొంతమంది గిరిజనేతరులు న్యాయస్థానంను ఆశ్రయించారు. ఈ విషయం న్యాయ స్థానం పరిధిలో ఉండగానే మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలను వంద శాతం గిరిజనులకు కేటాయిస్తూ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆయా గ్రామాలలో సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు రిజర్వేషన్ల ప్రకారం వివిధ పార్టీల తరపున అభ్యర్థులు నామినేషన్ వేశారు. నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను, అభ్యర్థుల గుర్తులను సైతం అధికారులు ప్రకటించారు. బ్యాలట్ పేపర్లు, బ్యాలట్ బాక్సులతో పోలింగ్ అధికారులు, సిబ్బంది సైతం తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. తెల్లవారితే ఎన్నికలు జరుగుతాయనగా తుది దశలో మంగపేట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిలిపివేయాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో మంగపేట మండలంలో పంచాయతీ ఎన్నికలు నిలిపివేశారు. అనంతరం మండల పరిషత్, జిల్లా పరిషత్ కు సంబంధించిన ఎన్నికలు కూడా నిలిచిపోయాయి. సుమారు 14 ఏండ్లుగా మండలంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో మండలంలో ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది. కాగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోనైనా మంగపేట మండలంలో పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయా లేదా అనే చర్చ గత కొద్ది రోజుల నుండి మండలంలో జరుగుతుంది.

### జీపీ నిధులు దుర్వినియోగం ......... పోలెబోయిన ఆదినారాయణ (ఆదివాసి ప్రజా సంఘాల జేఏసి మండల అధ్యక్షుడు ) ....

మంగపేట మండలంలో గ్రామ పంచాయతీలకు సుమారు పదిహేను సంవత్సరాల నుండి నుండి ఎన్నికలు జరగలేదు. ఇన్నేళ్ళుగా పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో మండలంలోని గ్రామాలలోని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. గిరిజన పల్లెల గురించి అయితే పట్టించుకునే నాధుడే లేడు. గిరిజన గ్రామాలలో త్రాగు నీరు డ్రైనేజీ, అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు పాలక వర్గం లేకపోవడంతో మండలంలో పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీలకు సర్పంచులు లేకపోవడంతో అధికారులు గ్రామ పంచాయతీ నిధులను కొల్లగొడుతున్నారు. నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలతో గతంలో మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా పని చేసిన చిలకమర్రి పుల్లయ్య, జంపుల ఆంజనేయులు, మున్వర్, చిలకయ్యలను జిల్లా పంచాయతీ అధికారులు సస్పెండ్ చేశారు. మంగపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన మాలోత్ హీరు నాయక్ ను టెర్మినేట్ కూడా చేశారు. ఇటీవల మండలంలోని నర్సాయిగూడెం, మల్లూరు గ్రామ పంచాయతీలలో నిధులు దుర్వినియోగం అయ్యాయని పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ కు మెమో కూడా ఇచ్చిన సంగతి తెలిసిందే. నిధులు దుర్వినియోగం ఆరోపణలపై సస్పెండ్, టెర్మినేట్ చేసిన పంచాయతీ కార్యదర్శులను కొన్నాళ్ళకు మళ్ళీ విధుల్లోకి తీసుకోవడంతో పంచాయతీ కార్యదర్శులలో భయం లేకుండా పోయింది. దీంతో నిధుల దుర్వినియోగం ప్రవాహానికి అడ్డు లేకుండా పోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం మంగపేట మండలంలో స్థానిక సంస్థలలో వంద శాతం సర్పంచ్ స్థానాలను గిరిజనులకు రిజర్వేషన్ చేసి ఎన్నికలు నిర్వహించాలి.

# సాగర్ సందర్శించిన 23 దేశాల ప్రతినిధులు



నాగార్జునసాగర్:

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను బుధవారం నాడు 23 దేశాలకు చెందిన 27 మంది ప్రతినిధులు సందర్శించారు. నేపాల్ శ్రీలంక, రష్యా, వియత్నాం ,జింబాబ్వే,



నైజీరియా, ఎతోపియా, సౌత్ సూడాన్, టాన్జేనియా, జమైకా, జోర్డాన్ మొదలగు 23 దేశాల ప్రతినిధులు ఈ నెల 15వ తేదీ నుండి హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో వీరు వివిధ రంగాలలో నూతన ఆవిష్కరణలు అభివృద్ధి అనే అంశంపై శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 30వ తేదీతో ఈ శిక్షణ ముగియనుంది. ఈ శిక్షణలో భాగంగా బుధవారం నాడు టీం కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ను సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ ను చేరుకొని అక్కడ పురావస్తు మ్యూజియాన్ని, మాన్యుమెంట్స్ ను సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ వనం వివరాలకు సంబంధించిన వీడియోని వీక్షించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు అనంతరం బుద్ధ చరిత వనం, ధ్యానవనం, స్థూప వనాలను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ నాగర్జున కొండ చారిత్రక విశేషాలను, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు డి ఆర్ డి ఎ పి డి శేఖర్ రెడ్డి, పెద్దవూర తాసిల్దార్ రఘు, సాగర్ సిఐ శ్రీను నాయక్, సాగర్ డ్యాం ఈ ఈ,,నాగేశ్వరరావు,ఎ ఇ కృష్ణయ్య బుద్ధవనం అధికారులు శాసన, రవిచంద్ర, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి, సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, ఎస్ పి ఎఫ్ ఎస్ ఐ రఘు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో కురిసినభారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య





అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి :

జిల్లాలో కురిసిన వర్షాలపట్ల అన్ని శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు . గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణిగుంట ఎర్రగుంట, మాసాను కుంట చెరువులు వరదనీటితో పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పర్యటించారు. రేణిగుంట చెరువులో ఏర్పడిన గండిని పరిశీలించిన కలెక్టర్ తక్షణ మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లాలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08455 – 276155 ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా, సంబంధిత అన్ని విభాగాలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యకలాపాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి. చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు,వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. తండాలలో గర్భిణీ స్త్రీలు (%జుణణ – జుఇజూవషేవస ఙఖవ శీట ణవశ్రీఱజవతీఎ%) నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. %ూచీవీ%లు, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు .

అక్షరకాలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## లేడీ పోలీస్ ఆఫీసర్‌కి ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్

జైపూర్ క్రీడాకారులు క్రీడా పోటీలలో నిరంతరం బంగారు పతకాలు సాధిస్తున్నారు. జైపూర్‌కు చెందిన కచ్నార్ చౌదరి రీసెంట్‌గా చెన్నైలో జరుగుతున్న సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో 15.75 మీటర్ల దూరంతో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. అంతకుముందు ఆమె రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఆట మరింత మెరుగుపడింది. అయితే, ఆమె ఇంకా తన అత్యుత్తమ ప్రతిభను సాధించలేకపోయింది. ఇది ఆమెను ఒలింపిక్స్ రేసులో ఉంచుతుంది. కాచ్నార్ కాకుండా రాజస్థాన్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలలో, కచ్నార్ చౌదరి షాట్‌పుట్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం , డిస్కస్ త్రోలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కచ్నార్ 18.41 మీటర్ల జాతీయ రికార్డు కంటే కేవలం 3.5 మీటర్ల వెనుకబడి బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. కచ్నార్ వరుసగా రెండుసార్లు ప్రపంచ పోలీస్ క్రీడలలో పతకాలు సాధించింది. ప్రపంచ పోలీస్ క్రీడల్లో 70 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. దీనితో పాటు అమెరికాలోని అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్‌లో కచ్నార్ చౌదరి బంగారు పతకం గెలుచుకున్నారు. కచ్నార్ చౌదరి తన షాట్‌పుట్ ఆటను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు, అప్పటి నుండి ఆమె అనేక పోటీలలో బంగారు , వెండి పతకాలను గెలుచుకుంది. కచ్నార్ చౌదరి తండ్రి పరేష్ చౌదరి కూడా షాట్‌పుట్ , డిస్కస్ త్రోయర్. చెన్నైలో జరిగిన సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో సీనియర్ విభాగంలో కచ్నార్ చౌదరికి ఇది మొదటి బంగారు పతకం. ఈ పోటీలో ఆమె తన రెండవ ప్రయత్నంలో 15.41 మీటర్లు నాల్గవ ప్రయత్నంలో 15.75 మీటర్ల దూరం ప్రయాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె ముంబైలోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. కచ్నార్ చౌదరికి 19 సంవత్సరాల వయసులో రైల్వేస్‌లో ఉద్యోగం వచ్చింది. దీని తర్వాత ఆమె రాజస్థాన్ పోలీస్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె




రాజస్థాన్ పోలీస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ దేశాలలో జరిగిన పోలీస్ గేమ్స్ వంటి అనేక పోటీలలో ఆమె అనేక పతకాలు గెలుచుకుంది. కచ్నార్ చౌదరి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా బంగారు పతకం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో నిరంతరం పతకాలు సాధించడం ద్వారా, కచ్నార్ రాజస్థాన్ పోలీస్ పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిస్తోంది. ఆమెను అనేకసార్లు సత్కరించారు. క్రీడలతో పాటు, కచ్నార్ చౌదరి చదువులో కూడా టాపర్‌గా నిలిచింది. ఆమె 12వ తరగతిలో 90% మార్కులు సాధించి బిఎ, ఎంఎ (ఇంగ్లీష్)లో ఫస్ట్ డివిజన్ సాధించింది. ప్రస్తుతం కచ్నార్ ఎల్‌ఎల్‌బి చదువుతోంది. క్రీడలను చదువుతో సమతుల్యం చేసుకోవడం చాలా కష్టమని కచ్నార్ చౌదరి అంటున్నారు. క్రీడలు , చదువు రెండింటిలోనూ విజయం సాధించాలంటే నిరంతరం కష్టపడి పనిచేయాలి. 1999 మే 17న చురు జిల్లాలోని సుజన్‌గఢ్ పట్టణంలో జన్మించారు. కచ్నార్ చౌదరి తల్లి అనితా సింగ్ తండ్రి పరేష్ చౌదరి రాజస్థాన్ విద్యా శాఖలో పనిచేస్తున్నారు. కచ్నార్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.76 లక్షల మంది, యూట్యూబ్‌లో 1 లక్ష మంది. ఫేస్‌బుక్‌లో 3.09 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. తన తొలి అంతర్జాతీయ క్రీడను 19 సంవత్సరాల వయసులో ఆడింది, అక్కడ ఆమె రాజస్థాన్ నుండి షాట్ పుట్‌లో అతి పిన్న వయస్కురాలైన అథ్లెట్. కచ్నర్ తన షాట్ పుట్ ఆట కోసం వివిధ ప్రదేశాలలో శిక్షణ పొందింది. ఆమె జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోచ్ వీరేంద్ర పూనియాతో కలిసి చాలా కాలం పాటు ప్రాక్టీస్ చేసింది. కచ్నర్ చౌదరి ఇప్పటివరకు 2024లో ఇంటర్-స్టేట్ నేషనల్‌లో షాట్‌పుట్‌లో 16.76 మీటర్లు చేసింది, ఇది ఆమె వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన. 18 సంవత్సరాల వయస్సు నుండి, కచ్నర్ చౌదరి అనేక టోర్నమెంట్లలో బంగారు పతకాలు గెలుచుకుంది. ఆమె ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు , ఓపెన్ నేషనల్ గేమ్స్‌లో బంగారు , వెండి పతకాలు గెలుచుకుంది. 2016లో జరిగిన జూనియర్ నేషనల్ యూత్ నేషనల్‌లో కచ్నర్ బంగారు పతకాలు గెలుచుకుంది. 2018లో గౌహతిలో జరిగిన జాతీయ అంతర్-రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఆమె 2019లో దక్షిణాసియా క్రీడలలో కాంస్య పతకాన్ని, 32వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది కాకుండా, కచ్నార్ అనేక ఓపెన్ టోర్నమెంట్లలో బంగారు , వెండి పతకాలను గెలుచుకున్నాడు.

## ఆసియా కప్ కోసం జాబితా ప్రకటించిన 6 దేశాల జట్లు

కప్ టోర్నీ ప్రారంభం కావడానికి ఇంకా 2 వారాల సమయం మాత్రమే ఉంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 8 ఆసియా జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్తాన్ గ్రూప్ ఏలో ఉన్నాయి. దాయాది జట్లు ఇప్పటికే తమ జట్లను ప్రకటించాయి. 2 గ్రూపుల్లోని 3-3 జట్లు తమ జట్లను ప్రకటించాయి, మరో 2 జట్లు ఆటగాళ్ల జాబితా విడుదల చేయాల్సి ఉంది. అయితే 6 జట్లలోని ఆటగాళ్ల వివరాలు ఇవి. ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి 19 వరకు గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 8 జట్ల మధ్య 12 లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్క మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత 2 గ్రూపుల నుంచి టాప్ 2 జట్లు సూపర్ ఫోర్‌కు చేరుకుంటాయి. మిగిలిన 4 జట్లు ఇంటిదారి పడతాయి. గ్రూప్ %ూా , దీ% ల నుండి మూడేసి జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి.

గ్రూప్ ఏ జట్ల వివరాలు:

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్




వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, సంజూ శాంసన్ జితేశ్ శర్మ, అక్షర్ పటేల్, రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్.

పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ ఆగా (కెప్టెన్), ఫహీమ్ అష్రఫ్, అబ్రార్ అహ్మద్, ఫఖర్ జమాన్,



హారిస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం జూనియర్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

ఒమన్ జట్టు: జతిందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మిర్జా, సుఫ్యాన్ యూసుఫ్, ఆశిష్ ఒడెడేరా, వినాయక్ శుక్లా, ఆమిర్ కలీమ్, మహ్మద్ నదీమ్, సుఫియాన్ మహమూద్, ఆర్యన్ బిష్త్, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, మహ్మద్ ఇమ్రాన్, కరణ్ సోనవాలే, జిక్రియా ఇస్లాం, నదీమ్ ఖాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ.

గ్రూప్ బీ జట్ల వివరాలు:

అఫ్ఘనిస్తాన్ జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రెహ్మానుల్లా గుర్బాజ్, దర్విష్ రసూలి, సెడిఖుల్లా అటల్, కరీమ్ జనత్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, అల్లాహ్ గజన్‌ఫర్, నూర్ అహ్మద్, ఫరీద్ మాలిక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, నవీన్-ఉల్-హక్, ఫజల్‌హక్ ఫరూఖీ.

బంగ్లాదేశ్ జట్టు: లిటన్ దాస్ (కెప్టెన్), తంజీద్ హసన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జేకర్ అలీ అనిక్, పర్వేజ్ హుస్సేన్ ఇమోన్, షమీమ్ హుస్సేన్, ఖాజీ నూరుల్ హసన్ సోహన్, రిషద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, మెహెదీ హసన్, తంజీమ్ హసన్ సాకిబ్, షోరుఫుల్ ఇస్లాం, షైఫ్ ఉద్దీన్, తస్కిన్ అహ్మద్.

హాంగ్‌కాంగ్ జట్టు: యాసిమ్ ముర్తజా (కెప్టెన్), బాబర్ హయాత్, నసరుల్లా రాణా, మార్టిన్ కోయెట్జీ, అన్షుమాన్ రాథ్, జీషన్ అలీ, నిజాకత్ ఖాన్ మహ్మద్, కల్హాన్ మార్క్ చల్లా, ఆయుష్ ఆశిష్ శుక్లా, మహ్మద్ ఎజాజ్ ఖాన్, ఆదిల్ మహమూద్, హరూన్ మహ్మద్ అర్షద్, అలీ హసన్, షాహిద్ వాసిఫ్, అతిక్ ఉల్ రెహ్మాన్ ఇక్బాల్, కించిత్ షా, గజన్‌ఫర్ మహ్మద్, మహ్మద్ వహీద్, అనాస్ ఖాన్, ఎహ్సాన్ ఖాన్.




## టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్

### ఆసియా కప్ మ్యాచ్?లకు 'ఫ్రీ ఎంట్రీ'

టీమ్ఇండియా ఫ్యాన్స్?కు గుడ్?న్యూస్. 2025 హాకీ ఆసియా కప్ టోర్నమెంట్?కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్?తో ముగుస్తుంది. ఈ మ్యాచ్?లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది. బిహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్? మ్యాచ్?లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్‌సైట్ ద్వారా ఆసియా మ్యాచ్‌లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా




ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్‌గిర్‌లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కి అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబాలు, విద్యార్థులు, యువ ఆటగాళ్లు ప్రపంచ స్థాయి హాకీని ప్రోత్సహించడానికే ఫ్రీ ఎంట్రీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ముఖ్య అదే అని చెప్పారు. అలాగే దేశంలో హాకీ క్రీడను ప్రోత్సహించడానికి తామెంతో కృషి చేస్తామని అన్నారు. ఇది ఒక ఆట మాత్రమే కాదని, ఇది ఒక క్రీడా సంబరం అని పేర్కొన్నారు. 2026 హాకీ వరల్డ్?కప్? టోర్నమెంట్ కూడా క్వాలిఫయర్ రౌండ్?లోనే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్?లో విజేతగా నిలిచిన జట్టుకు 2026 వరల్డ్?కప్?నకు నేరుగా అర్హత లభిస్తుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు. అయితే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఒమన్ జట్లు కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్థాన్ జట్టు భారత్?కు వచ్చి ఇక్కడ



ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, పాక్ భద్రతా కారణాలు సాకుగా చూపించి టోర్నీ నుంచి స్వయంగా వైదొలిగింది. భారత్ వాళ్లను ఎప్పుడూ తిరస్కరించకపోయినా, పాకిస్థాన్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని రీసెంట్?గా హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ కుమార్ టిర్కీ తెలిపారు. ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును భారత్ ప్రకటించింది. స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్సీన్?గా వ్యవహరించనున్నాడు.



# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!

**మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బంధిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది.**





అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది. దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు. మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి. సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే. ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.

## వృద్ధాప్యం భారం కావొద్దు..

గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది. దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి.










# అలియాభట్ కాదట.. నాగ్ అశ్విన్ సినిమాపై మరో క్రేజీ గాసిప్..!

కల్కి 2898 ఏడీ సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు డైరెక్టర్ నాగ్ అశ్విన్. ఈ టాలెంటెడ్ దర్శకుడు సూపర్ స్టార్ రజినీకాంత్‌తో సినిమా చేయబోతున్నాడని వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన బయటకు రాలేదు. నాగ్ అశ్విన్ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాకు ప్లాన్ చేస్తున్నాడని ఇప్పటికే క్రేజీ న్యూస్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. పాపులర్ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీనివాస రావు కథనందిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటి అలియా భట్ లీడ్ రోల్‌లో నటించనుందని పుకార్లు కూడా ఊపందుకున్నాయి.అయితే ఈ వార్త ఇలా తెరపైకి వచ్చిందో లేదో ఇప్పుడు మరో భామ పేరు వైరల్ అవుతోంది. పాపులర్ మలయాళ హీరోయిన్ నాగ్ అశ్విన్ సినిమాలో లీడ్ రోల్ చేస్తుందని మరో టాపిక్ హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరనేది మాత్రం సస్పెన్స్‌లో ఉండగా.. ప్రస్తుతానికి వైజయంతీ మూవీస్ బ్యానర్ నుంచి మాత్రం దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. నాగ్ అశ్విన్ ఇప్పటికే ప్రభాస్‌తో కల్కి పార్ట్ 2ను కూడా లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఈ క్రేజీ డైరెక్టర్ ఏ ప్రాజెక్టు చేసినా కల్కి పార్ట్ 2ను ముందుగా సెట్స్‌పైకి తీసుకెళ్లిన తర్వాతే మిగితా సినిమాలపై ఫోకస్ పెట్టాలనుకుంటున్నాడట. రాబోయే రోజుల్లో ఫీమేల్ సెంట్రిక్ మూవీపై ఏదైనా అప్‌డేట్ ఇస్తాడేమో చూడాలి మరి.



# మలయాళం నుంచి మరో సూపర్ హీరో మూవీ..

సినిమా ప్రేక్షకులను అలరించేందుకు మలయాళం నుంచి మరో సూపర్ హీరో మూవీ రాబోతుంది. ఇప్పటికే మలయాళం నుంచి వచ్చిన సూపర్ హీరో మూవీ మిన్నల్ మురళి సూపర్ హిట్ అందుకోగా.. తాజాగా మరో చిత్రం ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతుంది. మలయాళ నటులు కల్యాణి ప్రియదర్శన్ (%ఖుశ్రీఝఅఱ రాతీఅఝుఝతీంష్ట్రుఅ%), నస్లేన్ (%చీఝంశ్రీవఅ%) ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'కొత్త లోక' (%ఖశీస్త్రు రాశీఝుష్ట%). చాప్టర్ 1 చంద్ర. ఈ సినిమాకు డామినిక్ అరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. వేఫర్ర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమా ఆగష్టు 29ర ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.




# దయచేసి నా ఇంటికి రాకండి.. ఈగ విలన్ ఎమోషనల్ పోస్ట్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ తన తాజా చిత్రం 'బిల్లా రంగా బాషా' షూటింగ్‌తో బిజీగా ఉన్నప్పటికీ, తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఓ ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 2న పుట్టినరోజు జరుపుకోనున్న సుదీప్, ఈ ఏడాది వేడుకలు మాత్రం గతంలోలాగా తన ఇంటి వద్ద జరగవని స్పష్టం చేశారు. సుదీప్ సోషల్ మీడియా ద్వారా చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. "నా తల్లి లేకుండా నేను జరుపుకునే తొలి పుట్టినరోజు ఇది. ప్రతి సంవత్సరం మీ ప్రేమతో నా ఇంటి వద్ద పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉండేది. కానీ ఈసారి మానసికంగా నేను సిద్ధంగా లేను," అని ఆయన పేర్కొన్నారు.



# శ్రష్టి వర్మ.. బిగ్ బాస్ 9లో ఎంట్రీ?

స్టార్ డ్యాన్స్ మాస్టర్ జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసి, అతనిపై కేసు పెట్టిన శ్రష్టి వర్మ ఇప్పుడు మరోసారి వార్తల్లోకెక్కింది. ప్రముఖ డ్యాన్స్ రియాలిటీ షో 'ఢీ' ద్వారా గుర్తింపు పొందిన శ్రష్టి, జానీ మాస్టర్ వద్ద అసిస్టెంట్ గా పలు సంవత్సరాలు పని చేసిన సంగతి తెలిసిందే. ఆ తరువాత అతనిపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ పోలీస్ కేసు పెట్టి సంచలనం సృష్టించింది. ఈ కేసుతో జానీ మాస్టర్ అరెస్ట్ అయి, జైలు కూడా వెళ్లి వచ్చారు. అయితే జానీ భార్యతో పాటు ఆయన అభిమానులు ఈ ఆరోపణలు ఖండించగా%ా% శ్రష్టి మాత్రం తన వాదనలపై స్ట్రాంగ్‌గా నిలబడి పలు ఇంటర్వ్యూల్లో ఆరోపణలను మరింత వివరంగా వెల్లడించింది. ఈ వ్యవహారం పూర్తిగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో శ్రష్టి పేరు ఒకటే మారుమోగిపోయింది.ఇప్పుడు ఆమె గురించి మరో హాట్ టాపిక్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో శ్రష్టి వర్మ పాల్గొనబోతుందన్న వార్తలు బయటకొచ్చాయి. ఇప్పటికే ఈ రియాలిటీ షోకు సంబంధించి కొంతమంది సెలబ్రిటీలను ఫైనల్ చేసినట్టు తెలుస్తుండగా, శ్రష్టి వర్మ కూడా ఆ లిస్టులో ఉన్నట్లు బిగ్ బాస్ వర్గాల సమాచారం. ఈమె బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెడితే%ా% ఆమె గత అనుభవాలను, వివాదాలను ఆధారంగా చేసుకుని షోకి భారీగా ఎమోషనల్ డ్రామా,





# 'సుందరకాండ' రివ్యూ.. నారా రోహిత్ మూవీ ఎలా ఉందంటే.?

యువ కథానాయకుడు నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'సుందరకాండ' ఈ సినిమాకు వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వం వహించగా.. అలనాటి నటి శ్రీదేవి విజయ్‌కుమార్, వ్రితి వాఘని హీరోయిన్లుగా నటిస్తున్నారు. మిడిల్ ఏజ్‌కి వచ్చి యువకుడికి పెళ్లి కష్టాలంటే ఎలా ఉంటాయో అనే కథ ఆధారంగా ఈ చిత్రం రాగా.. వినాయక చవితి కానుకగా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ఎలా ఉంది అనేది రివ్యూలో చూసుకుంటే.!



# ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి








నల్లగొండ, ఆగస్టు 28 (అక్షర కలం )

జాతీయ క్రీడా దినోత్సవం మరియు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మేకల అభినవ్ స్టేడియం వరకు నిర్వహించిన "జాతీయ క్రీడా దినోత్సవ రన్ ను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని, అంతేకాక క్రీడలతో ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, చురుకుగా పనిచేసేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. అలాంటి క్రీడల పట్ల జిల్లాలోని విద్యార్థులందరూ ఆసక్తి కనపరచాలని, క్రీడల్లో మంచి ప్రతిభను చూపించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మమ్మద్ అక్బర్ అలీ, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిపిఓ వెంకయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు క్రీడాజ్యోతిని వెలిగించారు.

# పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని వినాయకునికి వినతి పత్రం అందజేత



చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని వినాయకుడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు కొంపల్లి సూర్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఇవ్వవలసిన సుమారు ?8,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని అన్నారు. యాజమాన్యాల సర్టిఫికెట్లను ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సకాలంలో సర్టిఫికెట్లు అందకపోవడంతో కౌన్సిలింగ్లకు హాజరు కాలేక అనేక మంది విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వంగూరి గణేష్, సందీప్ వర్మ , మధు , సంపత్ , ఆదిత్య , ప్రవీణ్, పాల్గొన్నారు.

# చిట్యాల వాసికి సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ పురస్కారం

చిట్యాల : అక్షర కలం ( ప్రతినిధి )

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన డాక్టర్ గంటెపాక శ్రీను ప్రతిష్టాత్మక సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక అయ్యారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సంస్థ ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ ఫౌండర్ అధ్యక్షుడు వై నాగయ్య, గౌరవాధ్యక్షుడు కేవీఎస్ లక్ష్మణరావు గురువారం తెలియజేశారు దక్షిణాది రాష్ట్రాల నుండి వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారిని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. సంస్కృత భాష సాహిత్యానికి గంటెపాక శ్రీను చేసిన విశేష కృషికి ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుంటూరులో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిర్ లో ఈ నెల 31న జరిగే పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాల్లో ఆయనకు ఈ అవార్డు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తాను సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తన ఎంపికకు సహకరించిన ఎస్పిఎల్టిఓ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



# అన్ని శాఖల సమన్వయంతో వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ఆగస్టు 28 (అక్షర కలం )

గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరం నుండి ఆర్డీవోలు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీ ఓలు, ఏపీవోలు, ఫారెస్ట్ ఆఫీసర్ తో వనమహోత్సవం పై వెబ్ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి శాఖ నిర్దేశించిన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని, సాంఘిక సంక్షేమ , గిరిజన సంక్షేమ శాఖలు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలలో, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలలో ఎంపీడీవో ల సమన్వయంతో పూల మొక్కలను, డెకరేషన్ మొక్కలను నాటించాలని, పరిశ్రమల శాఖకు సంబంధించి సిమెంటు పరిశ్రమలలో డీఎఫ్ఓతో కలిసి సిమెంటు ఫ్యాక్టరీ వారితో సమన్వయం చేసుకుని పెద్దగా పెరిగే మొక్కలు నాటించాలని, మైనారిటీ శాఖ సంబంధిత ప్రదేశాలలో జానపహాడ్ దర్గా వంటి దర్శనీయ స్థలాలలోమొక్కలు నాటించడం లేదా ప్లాంటేషన్ చేయించాలని, పోలీస్ శాఖ పోలీస్ స్టేషన్లోని ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని, సూర్యాపేట మున్సిపాలిటీ లో ఆర్డీవో సమన్వయంతో వారి పరిధిలో కొత్త , పాత రహదారుల్లో మొక్కలు లేనిచోట గుర్తించి మొక్కలు నాటాలని ,అలాగే కేసారం, గాంధీనగర్ లలో మొక్కలు నాటించాలని, తక్కిన మున్సిపాలిటీల పరిధిలో గల ఖాళీ ప్రదేశాలలో రహదారులకిరువైపుల మొక్కలు నాటించాలని, నీటిపారుదల



శాఖ ఎంపీడీవోలతో సమన్వయం చేసుకుని నీటిపారుదల కాలువ గట్ల మీద, చిన్న చిన్న కెనాల్స్ వద్ద, వాటర్ ట్యాంకుల వద్ద మొక్కలు నాటించాలని, ఎంఈఓ లు తమ తమ పరిధిలో గల హై స్కూల్, ప్రైమరీ స్కూల్స్ లో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో మొక్కలు నాటించాలని, ఎక్సైజ్ శాఖ తమ పరిధిలో ఉన్న ఎక్సయిజ్ స్టేషన్ ల ఆ అరణ్యంలో మొక్కలు నాటించాలని, దీనికి ప్రతి శాఖ కృషిచేసి వనమహోత్సవాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. తదుపరి కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు, సీజనల్ వ్యాధులు, ఎన్ ఆర్ జి ఎస్, గ్రామపంచాయతీ ఎన్నికలపై, అంగన్వాడీలలో త్రాగునీరు, టాయిలెట్స్, పి ఎం ఈ వై పనులపై జిల్లా పరిషత్ సీఈవో వివి అప్పారావు తో కలిసి జిల్లాలోని ఎంపీ డీవోలతో వెబ్ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ స ందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగబోవు




గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని, వర్షాలు కురుస్తున్నందువల్ల గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్, స్ప్రే ద్వారా శానిటేషన్ చేయించాలని డిపిఓను ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ప్రోసీడింగ్స్ అందుకున్న లబ్ధిదారులు గ్రౌండింగ్ పూర్తి చేసే విధంగా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్స్ పూర్తి చేయించాలని ముందుగానే సగం డబ్బులు ఇవ్వడం జరిగిందని, మిగతా డబ్బులు పూర్తి అయిన వెంటనే చెల్లించడం జరుగుతుందని అందువల్ల త్వరగా పూర్తి చేయించాలని సంబంధిత ఐసిడిఎస్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పీఎంఈవై సర్వే జరిపించి యాప్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, బి సి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద రాణి, పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్, జిల్లా హార్టికల్చర్ అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోబీ ఘాట్ ను వెంటనే పూర్తి చేయాలి



చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోని అసంపూర్తిగా ఉన్న మోడ్రన్ ధోబీ ఘాట్ కు నిధులు కేటాయించి అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం, రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న మోడ్రన్ దోబీ ఘాట్ ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండేళ్ల క్రితం రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అట్టహాసంగా మోడ్రన్ దోబీఘాట్ పనులు ప్రారంభించినా, స్లాబ్, మెట్లు వేసి నిలిపి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి తగిన నిధులు కేటాయించాలని, లేని పక్షంలో వృత్తిదారులందరిని సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహ్మ, రజక సంఘం మండల అధ్యక్షులు అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, అమరోజు రాములు, గొలనుకొండ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు రెయిన్ కోట్ ల పంపిణీ



అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి :

వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మొత్తం 150 మంది కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వర్షంలో పనిచేస్తున్నారని వారి కోసమే పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవి మా ఇల్లు సంస్థ కార్యదర్శి తోపాజి హరీష్, సభ్యులు మ్యాడంరాధా కిషన్, కొంపల్లి విద్యాసాగర్, జులకంటి బుచ్చిలింగం, అమీటి కిట్టు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి, నాయకులు మహేష్ కుమార్, కిరణ్ గౌడ్, శ్రీహరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాటి సతీష్ కు బీజేపీతో సంబంధం లేదు ..

## బీజేపీ మండల అధ్యక్షుడు జానకిరాం

మంగపేట, ఆగస్టు 28 ( అక్షర కలం ) :



మండలంలోని తిమ్మంపేట బీసీ కాలనీకి చెందిన పల్నాటి సతీష్ కు బీజేపీతో ఎటువంటి సంబంధం లేదని బీజేపీ మంగపేట మండల అధ్యక్షుడు రావుల జానకిరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను ( రావుల జానకిరాం ) భారతీయ జనతా పార్టీ మంగపేట మండల అధ్యక్షులు నియమితులయినప్పటి నుండి మండల కమిటీ ఏర్పాటు చేసుకుని బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశానుసారంగా పని చేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలపై, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు తదితర అంశాలను నిత్యం ఎండగడుతూ పార్టీని ఎంతోగానో ముందుకు తీసుకెళ్తున్నానని రావుల జానకిరాం తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని తిమ్మంపేట బీసీ కాలనీకి చెందిన పల్నాటి సతీష్ అనే వ్యక్తి తాను మంగపేట బిజెపి మండల అధ్యక్షుని అని చెప్పుకుంటూ పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నాడని అన్నారు. పల్నాటి సతీష్ ను గతంలో బిజెపి మంగపేట మండల అధ్యక్షునిగా జిల్లా పార్టీ ప్రకటించినప్పుడు పల్నాటి సతీష్ పార్టీని తన స్వలాభం కోసం, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు, చట్ట విరుద్ధమైన పనులు చేయడంతో పల్నాటి సతీష్ పై క్రిమినల్ కేసు పెట్టడం జరిగిందన్నారు.

# జిల్లాలో కురిసినభారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య

అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి :

జిల్లాలో కురిసిన వర్షాలపట్ల అన్ని శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు . గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణిగుంట ఎర్రగుంట, మానాను కుంట చెరువులు వరదనీటితో పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పర్యటించారు. రేణిగుంట చెరువులో ఏర్పడిన గండిని పరిశీలించిన కలెక్టర్ తక్షణ మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టంచేశారు.జిల్లాలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08455 – 276155 ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా, సంబంధిత అన్ని విభాగాలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యకలాపాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి.చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు,వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటికి తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. తండాలలో గర్భిణీ స్త్రీలు (%జూణ – జూజూవషేమ ఖ్‌వ శీట జవల్ధీఐజవశీఐ%) నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. %ూవీవీ%లు, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితిని నివేదికలను సమర్పించాలని తెలిపారు . తాండా లలో గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అన్నారు. మునిసిపాలిటీ %ఙ% గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు , మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు . పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని %=జూ ఒ% మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో రోజువారీగా నీటి నమూనాలు సేకరించి



ల్యాబ్ పరీక్షలు చేయాలి. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో నీటి నిల్వ ట్యాంకులను క్లోరినేట్ చేసి శుద్ధి చేయాలి. మురికినీరు లేదా మట్టికణాలు కలిసిన త్రాగునీటిని శుద్ధి చేయడానికి అలమ్, క్లోరిన్ వాడకం తప్పనిసరని సూచించారు. ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని %=ఉడీ ఙ% పంచాయతీ రాజ్ %-% అధికారులను ఆదేశించారు .వాహన రాకపోకలకు ఆటంకం కలగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు . వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడటం, వాహన రాకపోకలకు ఆటంకం కలగకుండా తక్షణ తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని తెలిపారు . రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవీందర్ రెడ్డి, సంగారెడ్డి తహసీల్దార్ జయరామ్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరం విజయవంతం



అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి

నేడు పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ల కొరకు మూడవ బ్యాచ్ పేషెంట్లను పంపించినఎల్.రమాదేవి, కార్యనిర్వహణాధికారి, రామాలయం భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వార్ల అధ్వర్యంలో 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమైనవి. ఇందులో భాగంగా గురువారం మూడవ బ్యాక్ లో నలభై ఒక్క మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమంను ఎల్.రమాదేవి, కార్యనిర్వహణాధికారి, రామాలయం భద్రాచలం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎల్.రమాదేవి. కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించినారు. ఈ శిబిరములో మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థుల పాత్రను అభినందిస్తూ, నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనవని, నర్సింగ్ విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎల్.రమాదేవి,కార్యనిర్వహణాధికారి ఆకాంక్షించారు. ఈ శిబిరంలో డా.ఎస్.ఎల్. కాంతారావు డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మరియు ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ భద్రాచలం బి.రాహుల్ సహాయ సహకారాలతో ఈ శిబిరములు నిర్వహించగలు గుతున్నామని, వారికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆరువందలమంది కంటి ఆపరేషన్లకు ఎంపికైనారని, ప్రతి బ్యాచ్ లో నలభైఒక్క మంది చొప్పున పదిహేను బ్యాచ్ లు గా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం చేపడుతూ నేడు మూడవ బ్యాచ్ గా నలభై ఒక్క మందిని ఆపరేషన్ నిమిత్తం పుష్పగిరి కంటి ఆసుపత్రికి సికింద్రాబాద్కు తరలించినట్లు డా?ఎస్.ఎల్.కాంతారావు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా?ఎస్.ఎల్.కాంతారావు, ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, లయన్, వై. సూర్యనారాయణ, కమలా రాజశేఖర్, లయన్ పల్లంటి దేశప్ప, డా? భాను ప్రసాద్, జి. రాజారెడ్డి, జి. సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొందలపాటి కృష్ణారావుకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వదిన పువ్వాడ జయశ్రీ తండ్రి బొందలపాటి కృష్ణారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈరోజు వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,సతీమణి వసంత లక్ష్మి మరియు కుటుంబ సభ్యులు.కృష్ణారావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు,దండా జ్యోతిరెడ్డి,చిరుమామిళ్ల నాగేశ్వరరావు,మండల అధ్యక్షులు వీరునాయక్,నాయకులు సిరిపురపు సుదర్శన్, మచ్చా నరేందర్, షకినాబోజెండ్ల రామ్మోహన్,వల్లభనేని రామారావు, ఉస్మాన్ మాటేటి కిరణ్,దయాకర్,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యనాగార్జునుని బోధనలు ఇప్పటికీ ఆచరణీయాలే!

## చికాగో బౌద్ధాలయంలో ప్రసంగించిన శివనాగిరెడ్డి

చికాగో, ఆగస్టు 28:

రెండో బుద్ధునిగా కీర్తి గడించి, సా.శ. 1-2 శతాబ్దాల్లో కృష్ణా తీరంలో శ్రీపర్వత-విజయపురిలో (ప్రస్తుత నాగార్జునకొండ)తన జీవిత చివర దశలో నివసించిన ఆచార్య నాగార్జునుడు, తన బోధనలను పొందుపరిచి రచించిన సుహృల్లేఖ, రత్నావళి, మూలమాధ్యమికకారిక, శూన్యతాస్తపతి గ్రంథాలు ఇప్పటి తరానికి ఆచరణీయాలని ప్రముఖ బౌద్ధ పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి అన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఇల్లినాయిస్ రాష్ట్రం చికాగోలో 1944లో, రెండో ప్రపంచ యుద్ధ శిబిరాల్లో బంధితులైన జపాన్- అమెరికన్ల పునరావాస సందర్భంగా నిర్మించిన మిడ్ వెస్ట్ అమితాభ బౌద్ధాలయాన్ని గురువారం నాడు సందర్శించిన శివనాగిరెడ్డి, ఆచార్య నాగార్జునుని మధ్యమమార్గం, శూన్యవాదం, నైతిక వర్తన, సశ్చీలత, వివేకం, శాశ్వతానందాన్నిచ్చే బుద్ధుని చతురార్య సత్యాలు, ఆర్య అష్టాంగిక మార్గాలను ఆచరిస్తే ప్రస్తుత సమాజంలోని రుగ్మతలను నిర్మూలించవచ్చని తన ప్రసంగంలో వివరించారు. బుద్ధుని బోధనలు, నాగార్జునుని తాత్వికతలను ఈ తరానికి అందించి, బౌద్ధ సంస్కృతిని పరిరక్షించటానికి బుద్ధవనాన్ని నిర్మించటమైందని, దేశంలోనే అతిపెద్దదైన బుద్ధవనాన్ని దేశంలో నుంచి కాక దక్షిణాసియా, పశ్చిమ దేశాల బౌద్ధ పర్యాటకులు సందర్శిస్తున్నారని శివనాగిరెడ్డి చెప్పారు. అనంతరం చికాగో -మిడ్ వెస్ట్ బుద్దిస్ట్ టెంపుల్ ప్రధానాచార్యులు పూజ్య గ్యాదో కోనో వారి ప్రచురణలను శివనాగిరెడ్డికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో చికాగో సాహితీ మిత్రులు సంస్థ కార్యదర్శి జయదేవ్ మెట్టుపల్లి పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు గురువారం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా







కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం క్రింద 79 వేల 156 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుండగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం (70%), రాష్ట్ర ప్రభుత్వం (30%) భరిస్తాయన్నారు.ఖమ్మం జిల్లాలో 9 మండలాల పరిధిలో 35 గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల లోని గిరిజన జనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ఇంకా ఏమేమి వసతులు కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ, వారికి అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో గిరిజన జనాభాకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద పక్క ఇండ్లు, జల్ జీవన్ మిషన్ క్రింద త్రాగు నీరు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాలలో రోడ్లు ఉండేలా చూడాలని అన్నారు. పీ.ఎం. సూర్య ఘర్ పథకం క్రింద గ్రామాలలో ఆసక్తి గల గిరిజనుల ఇంటిపై సోలార్ విద్యుత్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఉండేలా చూడాలని, సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి ఆయుష్మాన్ కార్డు అందించాలని, అవసరమైన చోట అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.రొటీన్ కార్యక్రమంలా కాకుండా, గిరిజనులకు కావాల్సిన సదుపాయాలు, వసతులు వారే నిర్ణయించుకొనే విధంగా వారికి సులభతరం చేయాలన్నారు. తరతరాల నుండి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వాల నుండే సహాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో గిరిజనుల సమస్యలు తెలుసుకొని, నిజాయితీగా, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, అంకితభావంతో ప్రతి గిరిజనుడికి విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అధికారులతో, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం డేటా సేకరణ, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షర కలం /ప్రతినిధి:





గురువారం ఆమె ఈ విషయంపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 2017, ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 33600 మరణాలు సంభవించగా, ఆయా మండలాల నుండి జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 3121 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుల సంఖ్య పెరగాల్సి ఉందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ కుటుంబ ప్రయోజనం పథకానికై సేకరిస్తున్న డేటాలో భాగంగా కొన్ని మండలాలు బాగా చేయడం జరిగిందని, మరికొన్ని మండలాలలో పురోగతి తక్కువగా ఉందని, అలాంటి మండలాలు తక్షణమే వేగవంతం చేయాలని ఆదేశించారు. దేవరకొండ, నల్గొండ, మిర్యాలగూడ డివిజన్లో ఆయా మండలాల నుండి తక్కువ ధరఖాస్తులు వచ్చాయని, చండూరు డివిజన్లో దరఖాస్తుల ప్రక్రియ, డేటా సేకరణ బాగుం డడం పట్ల ఆమె ఆ విజన్ లోని మండలాల అధికారులను అభినందించారు. శనివారం నాటికి దరఖాస్తులను తహసిల్దార్ లు ఆర్డీవోలకు పంపించాలని ఆమె ఆదేశించారు. ఎంపీడీవోల ద్వారా వచ్చిన దరఖాస్తులు,వారు స్వీకరించిన దరఖాస్తులను తహసిల్దారులు ఏకకాలంలో పరిశీలన పూర్తి చేసి ఆర్డీవోకు సమర్పించాలన్నారు. గ్రామాలలో చనిపోయిన వారి వివరాల సేకరణకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులతో తక్షణమే ఎంపీడీవోలు టెలికాన్ఫరెన్స్ లేదా సమావేశం నిర్వహించి డేటాను సేకరించాలన్నారు. ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలని ,వివరాలనుతాను ర్యాండంగా తనిఖీ చేస్తానని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి మాట్లాడారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ ఆగస్టు 28( అక్షర కలం)

గురువారం ఆమె నార్కెట్ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓ పి, ఏఎన్ సి,మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించిన అనంతరం ప్రసవాలు, గర్భిణీ స్త్రీల సంఖ్య, ఏఎన్ సి పరీక్షలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.పిహెచ్ సి లలో సాధారణ ప్రసవాలను పెంచాలని చెప్పారు. కుక్క కాట్ల వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగారు.ప్రజలు వీధికుక్కల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని,కుక్క కాటుకు గురైన వారికి రేబిస్ వ్యాధి సోకకుండా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ సహకారంతో కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్నందున గ్రౌండింగ్ ను పెంచాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. కాగా నార్కెట్ పల్లి మండలంలో మొత్తం 308 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 158 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని పరిశీలిస్తున్నట్లు తహసిల్దార్ ఎంపీడీవోలు జిల్లా కలెక్టర్ కు వివరించారు. తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, తదితరులు ఉన్నారు.



# విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం

అక్షరకలం/తిరుమలాయపాలెం:

విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన విద్యుత్ అమరవీరులైన సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు పద్మనాభుల సుధాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొమ్ము శ్రీను మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో సాగిన మహా ఉద్యమంలో భాగంగా పోలీసు మూకలు జరిపిన కాల్పుల్లో భాగంగా సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డిలు కాల్పుల్లో వీరమరణం పొందారని వారి త్యాగం ఎన్నటికీ వృధా కాదని ఫలితంగానే విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు గడగడాల ఆడాల్సిన పరిస్థితి వచ్చిందని మీ ఆశయ సాధన కోసం ఎర్రజెండా బాటలో పయనిస్తామని మీ ఆశయాలను ముందుకు తీసే పోతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్ బొడ్డు లక్ష్మీనారాయణ సొంటి వెంకటేశ్వర్లు పిడియాల రామారావు జాలా కన్నయ్య కే శంకర్ రేపాకుల భద్రం గోపాలకృష్ణ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# తీవ్ర అల్పపీడనం.. బయటికి రావొద్దని హెచ్చరిక



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రంగా మారిందని తెలంగాణలోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఫ్లాష్ ఫ్లడ్స్ అలర్ట్ జారీ చేసింది.రాబోయే 24 గంటల్లో :కొత్తగూడెం, భూపాలపల్లి, కామారెడ్డి, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కాగా ఇప్పటికే రాష్ట్రంలో వర్షాలు దంచికొడుతున్నాయి.భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.పురాతన ఇళ్లలో ఉండే ప్రజలను వెంటనే ఖాళీ చేయించాలన్నారు. వాగులు, కాజ్ వేలు, కల్వర్టులపై రాకపోకలు నిషేధించాలని చెప్పారు. చెరువులు, కుంటలకు గండ్లు పడకు ండా చర్యలు చేపట్టాలన్నారు.అంటువ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయాలని, అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.

# గ్రంథాలయ పన్ను బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు





**సూర్యాపేట ఆగస్టు,28(అక్షర కలం )**

గురువారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారితో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలలో గ్రంథాలయ పాత పన్ను బకాయిలు, నూతన పన్నులు వసూలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, డి పి ఓ యాదగిరి,ఆడిటర్ శ్యాం సుందర్ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాసరెడ్డి, అశోక్ రెడ్డి,మున్వర్ అలీ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి

## ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు ,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.



# వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి..... అనుదీప్ దురిశెట్టి

**వరద, వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**

**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**









**రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పోరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి...

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలి**

**ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు**

**ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలి**

**విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తదితర అంశాలపై అదనపు కలెక్టర్, మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు మొదటి జత రాని కొత్త విద్యార్థుల జాబితా, రెండవ జత రాని విద్యార్థుల వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏక రూప దుస్తులు రెండు జతలు పంపిణీ చేసినప్పటికి ఆన్ లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని, వీటిని గుర్తించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఈ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న పాఠ్య పుస్తకాల స్టాక్ అంతర్గతంగా అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని, కొత్తగా చేరిన విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రాబోయే సమీక్ష నాటికి ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్, సి.ఆర్.పి.లు, మండల విద్యా శాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ సాంకేతిక అంశాలు పరిష్కరించి పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో పని చేయాలని, విద్యార్థుల వారీగా వివరాలు జిల్లా లాగిన్ లో నమోదు అయ్యేలా సీఎంఓ పర్యవేక్షించాలని అన్నారు. మండల విద్యా శాఖ అధికారులు పూర్తి బాధ్యత తీసుకొని వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల పెండింగ్ ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో పదోన్నతులు లభించిన ఉపాధ్యాయులు, సిబ్బంది రిలీవ్, నూతన వర్క్ ప్లేస్ జాయినింగ్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో అవసరానికి మించి టీచర్లు ఉన్న పాఠశాల జాబితా, టీచర్ల జాబితా తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పదోన్నతులు కారణంగా ఏర్పడిన ఖాళీలలో, అవసరమున్న పాఠశాలల్లో ఈ టీచర్లను అడ్జస్ట్ చేస్తూ సెప్టెంబర్ లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఏపిఎంలు, సిఆర్పిలు, ఏఎస్ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తాయి - సిపిఎం



నల్లగొండ ఆగస్టు 28 (అక్షర కలం )

నరహంతక చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని జరిగిన చలో హైదరాబాద్ ర్యాలీపై కాల్పులు జరిపి ముగ్గురు రామకృష్ణ ,బాలస్వామి, విష్ణువర్ధన్ ల అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ఉన్నారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం చంద్రబాబు తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిన సందర్భంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని జరిగిన వివిధ ఆందోళన పోరాటాల్లో భాగంగా వామపక్ష పార్టీలు అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ చలో హైదరాబాద్ నిర్వహించగా బషీర్బాగ్ ఫ్లైఓవర్ దగ్గర పోలీసులతో కాల్పులు జరిపి ముగ్గురు ప్రాణాలు బలిగొన్నారని, వందలాదిమంది క్షతగాత్రులు అయ్యారని గుర్తు చేశారు. ఆ పోరాట పర్యవసానమే తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రజా పోరాటాల ను అనుచాలి అనుకున్న ప్రభుత్వాలు అంతమయ్యాయని అన్నారు. నాటి అమరుల స్ఫూర్తితో నేడు విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తున్న విధానాలపై సంఘటితంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మల్లం మహేష్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, గాదె నరసింహ, గుండాల నరేష్, సలివోజు సైదాచారి, పాక లింగయ్య, సర్దార్ అలీ, బాణాల పరిపూర్ణాచారి, కత్తుల యాదయ్య, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం

## బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నివాళులు !

## – నున్నా నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. 2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 25వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన రామకృష్ణ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి.వై.పుల్లయ్య మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు.



25 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. మోడీ ఆర్డినెన్స్ తెచ్చి స్మార్ట్ మీటర్లు దేశంలో, రాష్ట్రంలో ఏర్పాటుచేసి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చాలని చూస్తున్నారని, దానిని ప్రజలంతా తిప్పికొడుతూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్, జిల్లా నాయకులు జానీమియా, శింగు నర్సింహారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, ఎం.ఎ.జబ్బార్, ఎస్.కె.వి.ఎ.మీరా, దొంగల తిరుపతిరావు, ఎస్.నవీన్‌రెడ్డి, పిన్నింటి రమ్య, కార్పొరేటర్లు యర్రా గోపి, బి.జి.క్లెమెంట్, సిపిఎం 1టౌన్, 2టౌన్, 3 టౌన్ కార్యదర్శులు ఎస్.కె.నాగుల్‌మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు పోటు కళావతి, మేకల శ్రీనివాస్, సిహెచ్.సీతామహాలక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, వజినేపల్లి శ్రీనివాస్, సత్తెనపల్లి శ్రీనివాస్, చిన్న, సత్తెనపల్లి రాము, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్, రామయ్య, పాల్గొన్నారు.



# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల కీలకపాత్ర

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట ఆగస్టు 28 (అక్షర కలం)

గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ప్రతి పాఠశాలలో అత్యవసర సందర్భాలలో తప్పించి సోమ, మంగళవారాలు ఉపాధ్యాయులు తప్పనిసరిగా నూరు శాతం హాజరు కావాలని ,అదేవిధంగా తక్కిన రోజుల్లో టీచర్ల హాజరు శాతం పెంచాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 1 నుండి ప్రతి రోజు 9,10 తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని, అదేవిధంగా 6,7,8 తరగతుల విద్యార్థులకు "ప్రగతి గ్రూప్స్" పేరిట అదనపు తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి పాఠశాలలో, ప్రతి విద్యార్థి నెలలో పది రోజులు తెలుగు చదవాలని(పఠనోత్సవం),మరో పది రోజులు చూసి మంచిగా రాయాలని, చివరి పది రోజులు బేసిక్ మాథ్స్ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశిస్తూ వీటిలో ప్రతిభ చూపెట్టిన విద్యార్థులను బహుమతులు ఇచ్చి ప్రోత్సాహించేందుకు ప్రతి కాంప్లెక్స్ హెడ్ మాస్టారు కి 3000 రూపాయలు కలెక్టర్ మంజూరు చేశారు. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నెలలో 15 పాఠశాలలు తనిఖీ చేయాలని,తనిఖీలు చేసినప్పుడు ఎఫ్ ఎల్ యన్, ఎల్ ఐ పి లపై, అలాగే విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ చదివించాలని, పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతుల నిర్వహణ ,తదితర అంశాలపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. 9,10 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి గరిష్టంగా ప్రతి విద్యార్థి 90% మార్కులు, కనిష్టంగా 70 శాతం మార్కులు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని, దీనికి మీ వంతు సహకారంగా పిల్లలను ఇంటి వద్ద బాగా చదివిపించేలా చూడాలని వారికి తెలియజేయాలని సూచించారు. ఎక్కడైనా అదనపు నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు అవసరం ఉంటే తమకు తెలియజేయాలని, అదేవిధంగా రెండో జత యూనిఫామ్ మహిళా సంఘాలకు కుట్టడానికి ఇవ్వడం జరిగిందని, కుట్టటం పూర్తయిన చోట వెంటనే విద్యార్థులకు అందించాలని సూచించారు.తాను సందర్శించిన పాఠశాలలో ఐఎఫ్ పి ప్యానల్ ఉపయోగించిన పాఠశాలలో విద్యాబోధన బాగుందని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ లో ఒకాబులరీ లో భాగంగా ముందుగా కీలక పదాలు నేర్పించాలని సూచించారు.శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని ఖాళీ చేపించి వేరే భవనంలో పాఠశాలలు నిర్వహించాలని, ఎక్కడైనా టాయిలెట్స్ అవసరం ఉంచే ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని, ఎకో క్లబ్స్ లో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కోఆర్డినేటర్లు జనార్ధన్,శ్రావణ్ కుమార్, రాంబాబు, పూలమ్మ,ఎంఈవోలు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు,అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరయ్యారు.

# నిర్మాణరంగ సంక్షేమ బోర్డు రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

## వంగూరి రాములు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు...





నల్లగొండ, ఆగస్టు 28 (అక్షర కలం )

కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు పిలుపునిచ్చారు గురువారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ పట్టణ మహాసభ సలివోజు సైదాచారి పాక లింగయ్య ల అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్ లు గా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. 1996 కేంద్ర నిర్మాణరంగ సంక్షేమ చట్టం ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2009 భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందని దాని ద్వారా 9 రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో ఇస్తున్న ఆరు లక్షల 30 వేల రూపాయలను 10 లక్షలకు పెంచాలని సాధారణ మరణానికి ఇస్తున్న లక్ష 30 వేలు ఐదు లక్షలకు పెంచాలని ప్రసూతి వివాహ కానుకలు 30 వేల నుండి లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. అడ్డా ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అడ్డా మీదికి పనికొచ్చిన వారికి పేరు నమోదు చేసుకొని పనిలేని రోజుల్లో సంక్షేమ బోర్డు ద్వారా సగం కూలి చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు తొమ్మిది వేల రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిర్మాణ కార్మికులకు బైకులు ఇవ్వాలని ఇండ్లు లేని కార్మికులకు ఇంటి నిర్మాణానికి 10 లక్షలు సంక్షేమ బోర్డు ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది ఒక సిఐటియు మాత్రమేనని అన్నారు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకంతో పాటు ఇంటి యజమానుల ద్వారా కూడా లక్షలాది రూపాయలు ఇప్పించి ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు నిర్మాణరంగ కార్మికులు తమ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటమే తప్ప మరో మార్గం లేదని అన్నారు నల్గొండ పట్టణంలో సెప్టెంబర్ 20న జిల్లా మహాసభ సెప్టెంబర్ 24,25 భద్రాచలంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించి పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు యూనియన్ అధ్యక్షులు సలివొజు సైదాచారి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం పట్టణ నూతన కమిటీని 23 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు సలివోజు సైదాచారి కార్యదర్శి అవుట రవీందర్ కోశాధికారి దేవురపల్లి వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు పాక లింగయ్య కత్తుల జగన్ నోముల యాదయ్య సాగర్ల మల్లయ్య గడగోజు వెంకటాచారి సహాయ కార్యదర్శిలు భీమనపల్లి శంకర్ ,వల్లపు సైదరాజు, తవుడోజు నాగచారి ఏరాజు, బైరోజు ఆంజనేయులు కార్యవర్గ సభ్యుల గా ఉంగరాల సైదులు గుంజ లక్ష్మణ్ పిట్టల రమేష్ పోన్నెబోయిన లింగస్వామి, దుప్పలపల్లి శంకర్ కొండ నాగయ్య తదితరులను ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ ఐతరాజు రామచంద్రు ప్రభు చారి బ్రహ్మచారి దాసరి నాగరాజు నాంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి...

## – రాయగూడెనికి చెందిన 60 కుటుంబాలు చేరిక

## – కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి గురువారం చేరాయి. ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ,రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 500కే వంట గ్యాస్, ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి సత్యనారాయణ, నాగరాజు, మధు, బోలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలంలోని బాలంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎంపీ రేణుకా చౌదరి సన్నిహిత అనుచరులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రాధా కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో పూలదండలు అలంకరించి, కేక్ కట్ చేయడంతో పాటు సామూహికంగా మానుకొండకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న రాధా కిషోర్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు, పార్టీకి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మానుకొండ అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, యువజన నాయకులు, సీనియర్ జర్నలిస్టులు వేగినాటి మాధవరావు, రవికిరణ్ తదితరులు

## ఎంపీ వద్దిరాజు ఖమ్మం జిల్లాలో నెలకొన్న వరద స్థితిగతులపై కలెక్టర్ దురిశెట్టితో సమీక్ష



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం జిల్లాలో నెలకొన్న వరద స్థితిగతులపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో సమీక్షించారు. విస్తారంగా పడుతున్న వానలతో జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులపై ఎంపీ రవిచంద్ర గురువారం కలెక్టర్ అనుదీప్ కు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటనలో ఉన్న ఎంపీ రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావుల ఆదేశానుసారం కలెక్టర్ అనుదీప్ తో ఫోన్లో మాట్లాడి వానలు, వరద స్థితిగతులపై సమీక్ష చేశారు. వానల వల్ల ప్రస్తుతం జిల్లాలో సాధారణ పరిస్థితులే ఉన్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేవని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యా సంస్థలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని ఎంపీ రవిచంద్రకు కలెక్టర్ వివరించారు. వర్షాలతో ఎటువంటి పరిస్థితులు తలెత్తినా కూడా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఎంపీ రవిచంద్రకు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. వానలు, వరదలతో ఎలాంటి ఆస్థి, ప్రాణనష్టం వాటిల్లకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా, ప్రజలకు సాయమందించేందుకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎంపీ వద్దిరాజు కలెక్టర్ దురిశెట్టికి హామీనిచ్చారు. వరద నివారణకు చేపట్టవలసిన ముందు జాగ్రత్తలు, చర్యల గురించి ఎంపీ రవిచంద్ర కలెక్టర్ అనుదీప్ కు పలు సూచనలు చేశారు, సలహాలిచ్చారు.

## అభివృద్ధి నినాదం కాదు..! అది మా విధానం..

### గ్రామ స్వరాజ్యం స్వప్నం కాబోతుంది.

### ప్రజా ప్రభుత్వం చేస్తుంది దాన్ని సాకారం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

**అక్షర కలం, కొండ మల్లెపల్లి.**

కొండమల్లేపల్లిమండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి, గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తున్న దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్వివిధ వార్డులలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జలమయం అయిన రోడ్లు, వంతెనలు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు

### అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077

### కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**








జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతోనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని ఆన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం

# దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం







### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం/ప్రతినిధి :**





గురువారం ఆమె శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దారు జమీరుద్దీన్ లను అడిగి తెలుసుకున్నారు. కాగా ఏప్రిల్ 1,2017 నుండి మండలంలో 176 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 73 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 23 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులకు మేలు చేకూర్చేందుకుగాను దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేసి శనివారంలోగా ఆర్డిఓ ద్వారా ఆన్లైన్ లో పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శాలి గౌరారం నుండి ఊట్కూరు వెళ్లే రహదారిలో లో లెవెల్ కాజ్ వే పై నీరు ప్రవహిస్తుండగా పరిశీలించారు. అలాగే ఉట్కూరు నుండి బండమీదిగూడెం వెళ్లే రహదారి వద్ద కూడా రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని తెలుసుకొని పరిశీలించి పరిస్థితిపై నివేదిక సమర్పించాలని తహసిల్దారు, ఎంపీడీవోలను ఆదేశించారు.

# తెలంగాణ సభా సమరం ముహూర్తం రెడీ..!

**అక్షర కలం /ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం పెట్టారు. ఈ నెల 30వ తేదీ నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు తాజాగా స్పీకర్ ప్రసాదరావు నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఈ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే అంశాలను చర్చించాలనే విషయంపై సమావేశాలు ప్రారంభమైన రెండో రోజు బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దీనికి అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.

## సమరం ఖాయం!

వర్షాకాల సమావేశాల విషయానికి వస్తే అధికార పక్షం, విపక్షం బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తప్పదని స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై పినాకి చంద్రఘోష్ ఇచ్చిన నివేదికను సభలో ప్రవేశపెట్టి దీనిపై చర్చించి మాజీ సీఎం కేసీఆర్ పాలన బాగోతాన్ని తెలంగాణ సమాజానికి వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే చెప్పారు. దీనిపై ఖచ్చితంగా బీఆర్ఎస్ అడ్డుతగలడంతోపాటు ఇటీవలి పరిణామాలను కూడా ప్రస్తావించనుంది. దీంతో సభ వాడివేడి చర్చలకు వేదిక కానుంది. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సారైనా సభకు వస్తారా, రారా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. గతంలో ఒక్కసారి మాత్రమే ఆయన సభకు వచ్చారు. అది కూడా బడ్జెట్ సమావేశాల సమయంలో ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఆ తర్వాత ఈ 20 నెలల కాలంలో ఒక్కసారి కూడా సభకు రాలేదు. అనేకసార్లు సీఎం రేవంత్ రెడ్డి సహా స్పీకర్ ప్రసాదరావులు వ్యక్తిగతంగా కూడా కేసీఆర్ రావాలని విన్నవించారు. అంతేకాక బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు సవాళ్లు విసిరారు. ఈ నేపథ్యంలో ఈ దఫా కేసీఆర్ వస్తారా, రారా అనేది చూడాలి. మరోవైపు బీఆర్ఎస్ కూడా తమ పార్టీ తరఫున విజయం సాధించి కాంగ్రెస్లో చేరిపోయిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలన్న పట్టుదలతో ఉంది. దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు కూడా స్పీకర్కు గడువు విధించింది. ఈ క్రమంలో ఆయన ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ పరిణామాల క్రమంలో మరోసారి ఈ విషయాన్ని బీఆర్ఎస్ సభలో లేవనెత్తడం ఖాయమని తెలుస్తోంది. తద్వారా ఇరుపక్షాల మధ్య వాడివేడి మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉంది. అదేవిధంగా హైడ్రా, హైదరాబాద్లో జరుగుతున్న హత్యలు, దొంగతనాలు వంటి అంశాలు కూడా బీఆర్ఎస్కు ఆయుధాలుగా మారనున్నాయి.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955